నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శనివారం 23 డిసెంబర్ 2023 SATURDAY, DECEMBER 23, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 8


# ‘పార్లమెంట్’కు సన్నద్ధం

## లోక్‌సభ ఎన్నికలకు ముమ్మర కసరత్తు

- అటు అధికారులు.. ఇటు పార్టీల ప్రణాళిక
- ఇటీవల ఓటరు నమోదు ప్రక్రియ షురూ
- వచ్చే వారం నుంచి వివిధ ఎన్నికల కమిటీల నియామకం
- గెలుపు కోసం రాజకీయ పార్టీల ఫోకస్
- బరిలో నిలిచేందుకు పలువురు నేతల ఆసక్తి
- అధిష్టానం మెప్పు కోసం ప్రయత్నాలు

5లో..



రానున్న పార్లమెంట్ ఎన్నికలకు అంతా సన్నద్ధమవుతున్నారు. అటు అధికార యంత్రాంగం.. ఇటు రాజకీయ పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. ఎవరి పనుల్లో వారు బిజీ అవుతున్నారు. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. వచ్చే వారం తర్వాత వివిధ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత అధికారులు ఎన్నికల పనుల్లోనే తలమునకలు కానున్నారు. మరోవైపు బరిలో నిలిచేందుకు పలువురు అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. అటు అధిష్టానం మెప్పు, ఇటు ప్రజల్లో ప్రాచుర్యం పొందడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

*– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ)*

# నేడు ముక్కోటి ఏకాదశి

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముస్తాబైన వైష్ణవాలయాలు
- ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు
- ప్రత్యేక అలంకరణలో యాదగిరి గుట్ట ఆలయం
- ఆలయ వేళల్లో మార్పులు.. పలు ఆర్జిత సేవలు తాత్కాలికంగా నిలిపివేత

2లో..



వైకుంఠ ఏకాదశి రోజున మహా విష్ణువు గరుడ వాహన రూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి దర్శనమిస్తాడని భక్తుల నమ్మకం. శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైష్ణవాలయాలను ముస్తాబు చేశారు. ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యాదగిరి గుట్ట ఆలయాన్ని విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. ఆలయ పునర్నిర్మాణం తర్వాత రెండోసారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి అన్ని సౌకర్యాలు కల్పించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ వేళల్లో స్వల్ప మార్పు చేసినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈఓ రామకృష్ణారావు తెలిపారు.

*– యాదగిరిగుట్ట, డిసెంబర్ 22*

## విజ్ఞాన ప్రదర్శనలతో నైపుణ్యం వెలికితీత

- ఘనంగా జాతీయ గణిత దినోత్సవం
- ఎగ్జిబిట్స్‌తో ఆకట్టుకున్న విద్యార్థులు

వివరాలు 3లో...

# యాసంగి సాగుకు భగీరథ ప్రయత్నం

## సాగు నీటికి విరివిగా బోర్లు వేస్తున్న రైతులు



పాలకవీడులో బోర్లు వేస్తున్న రైతులు

- బావుల్లో పూడిక తీత
- నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లో రైతుల ప్రత్యేక చొరవ
- సాగర్ ఆయకట్టులో నీటి విడుదల లేకపోవడమే కారణం
- మంచి ధరతో వానకాలం మాదిరిగా యాసంగిలో వరి సాగుకు మొగ్గు

5లో..

ఈ ఏడాది సరిపడా వర్షాలు లేకపోవడం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులోకి నీళ్లు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో యాసంగిలో ఆయకట్టుకు నీరందించే పరిస్థితి లేదు. వానకాలంలో వరికి మంచి ధర రావడంతో యాసంగిలోనూ వరి సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. కాల్వ నీళ్లు లేకున్నా బోర్లు, బావుల ద్వారా సాగు చేసేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం కొత్తగా బోర్లు వేస్తున్నారు. బావుల్లో పూడిక తీస్తున్నారు. పాలకవీడు, నేరేడుచర్ల మండలాల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా బోర్ మిషన్‌లే నిదర్శనం. భూగర్భ జలాలు అడుగంటినా రైతులు ఖర్చుకు వెనుకాడకుండా నీళ్లు పడేదాకా బోర్లు వేస్తున్నారు. రానున్న పంటల దిగుబడే తమను కాపాడుతుందని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

*– పాలకవీడు, డిసెంబర్ 22*

- వినియోగదారుడి నుంచి మాత్రం పార్సిల్ రేటు పెంపు
- కూలి గిట్టడం లేదని వాపోతున్న హమాలీలు
- నిత్యావసర ధరల పెంపునకు అనుగుణంగా పెంచాలని వేడుకోలు

# ఆర్టీసీ కార్గోలో హమాలీల ఆక్రందన..!

## హమాలీ చార్జీ పార్సిల్‌కు రూ.10నుంచి రూ.5 తగ్గించిన ఆర్టీసీ




నల్లగొండ సిటీ, డిసెంబర్ 22 : నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు కేసీఆర్ సర్కార్ ఆర్టీసీలో కార్గో సేవలను ప్రవేశపెట్టింది. దాంతో బస్సుల్లో వచ్చే సామగ్రిని దించి ఎత్తేందుకు హమాలీలు పని చేసేవారు. గతంలో వారికి పార్సిల్‌ను బట్టి రూ.10 రూపాయలు ఇచ్చేవారు. తాజాగా పార్సిల్ చార్జీలను పెంచిన ఆర్టీసీ యజమాన్యం హమాలీ చార్జీలను మాత్రం తగ్గించింది. దాంతో హమాలీలకు కూలి గిట్టక పూట గడవడం కష్టంగా మారింది. గత 30 సంవత్సరాలకు పైగానే నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్‌లో పార్సిళ్ల ఎగుమతి, దిగుమతి చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. గతంలో ఏఎన్‌ఎల్ పేరున ఉన్న పార్సిల్ సెంటర్స్‌ను ప్రస్తుతం కార్గోగా మార్చారు. దీనిలో సరుకుల రవాణా జరిగే సందర్భంలో ఎగుమతి, దిగుమతి చేస్తున్న హమాలీలకు సరైన చార్జీలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అనుసరించి హమాలీల రేట్లు పెంచాల్సిన ఆర్టీసీ యాజమాన్యం ప్రస్తుతం తగ్గించడంతో రోజువారీ కూలి

మిగతా 6లో...